



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 27, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## లక్ష్యం సాధించాల్సిందే..

### పన్ను వసూళ్లపై అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

నాన్‌డ్యూటీ

పెయిడ్ లిక్కర్‌ను అడ్డుకోండి

ఆయా శాఖల పన్ను

వసూళ్లపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్: పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదాయాన్ని ఆర్జించే శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖల పన్ను వసూళ్లపై సోమ వారం సచివాలయంలో రేవంత్‌రెడ్డి సమీక్షించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకు పైగా చెల్లించేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధు లు ఆగడంతో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు వివరించారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రతి డిస్టిలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

**ఆదాయం తెచ్చే శాఖలకు సొంత భవనాలు**

రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. దీనికి స్పందించిన రేవంత్ ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఆదాయం తెచ్చే శాఖలకు కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు. అక్రమాలకు చెక్‌పెట్టేలా ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలన్నారు.

**వే బిల్లులు.. వాహనాల ట్రాకింగ్**

ఇసుక సరఫరా వాహనాలకు వే బిల్లులతోపాటు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వొద్దని సీఎం రేవంత్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావు

### సనత్‌నగర్ విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సనత్‌నగర్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తంమీద కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లు కూడా రావని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తేల్చి చెప్పారు. కాంగ్రెస్‌ను ఎక్కడా ప్రజలు నమ్మడం లేదనీ, రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని ఆ పార్టీ నేతలే నమ్మడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లిపోతారన్నారు. కిషన్‌రెడ్డి చేపట్టిన విజయసంకల్ప యాత్ర సోమవారం సనత్‌నగర్ నియోజకవర్గంలో కొనసాగింది. పద్మారావునగర్ స్వరాజ్య ప్రెస్ సర్కిల్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం యాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి మొదలైన యాత్ర ముషీరాబాద్ చౌరస్తా, బైబిల్ హౌస్, హిల్ స్ట్రీట్, షోలాపూర్ స్వీట్‌హౌస్, మహంకాళి స్ట్రీట్, బేగంపేట రైల్వేస్టేషన్,

(మిగతా 2వ పేజీలో)

## జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్



హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9వ తేదీన నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఇటీవలే 563 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ రిలీజ్ కాగా.. దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. దానికి అదనంగా మరిన్ని పోస్టులను చేర్చి కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇటీవల.. ప్రిలిమ్స్ రాత పరీక్ష కోసం ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కమిషన్ వెల్లడించింది. మార్చి 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇప్పటికే అభ్యర్థులు పెద్ద ఎత్తున గ్రూప్-1 పరీక్షలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## ఖమ్మం నుంచే పోటీ చేస్తా!



నేనేం తప్పు చేసిన?
ఇంకెన్ని రోజులు ఆగాలి?

కాంగ్రెస్ పార్టీలో
బీసీలంటే ఓట్లేసే మిషన్లేనా?

కొత్తవాళ్లకు సీట్లిస్తామంటే
మేమెటు పోవాలి?

పీసీసీ మాజీ అధ్యక్షుడు
వీ హన్మంతరావు ఫైర్

2లో



## సింగరేణి కార్మికులకు కోటి ప్రమాద బీమా

ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 40 లక్షల వరకు యూనియన్ బ్యాంక్‌తో సంస్థ ఒప్పందం

అధికారిక కార్యక్రమంలో ప్రతిపక్షంపై దాడిదుమ్మెత్తిపోసేందుకే ప్రాధాన్యం

రేవంత్ తీరుపై పరిశీలకుల విస్మయంసింగరేణి కార్మికులకు కోటి బీమా

2లో



## మేమొస్తే 'అగ్నిపథ్' రద్దు: ఖర్గే

### యువతకు న్యాయం చేయాలంటూ రాష్ట్రపతికి లేఖ

న్యూఢిల్లీ: తాత్కాలిక ప్రాతిపాదికన యువతను సైన్యంలో చేర్చుకునే 'అగ్నిపథ్' పథకాన్ని తాము అధికారంలోకి వస్తే రద్దుచేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ఈ పథకాన్ని ప్రకటించేనాటికే భర్తీ ప్రక్రియలో ఉత్తీర్ణులై నియామక పత్రాల కోసం ఎదురుచూసిన రెండు లక్షల మందికి తక్షణం ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన లేఖ రాశారు. 'సాయుధదళాల్లోకి శాశ్వత ప్రాతిపదికన నియామకాలు ఆగిపోవడంతో లక్షలాది మంది యువత భవితవ్యం అగమ్యగోచరంగా

(మిగతా 2వ పేజీలో)

## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు



పరీక్ష రాయనున్న 9.80 లక్షల మంది

1,521 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

ప్రతీ కేంద్రంలోనూ సీసీ కెమెరాలు

ఈసారి ప్రశ్న పత్రాల్లో తప్పులు రావు

ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శ్రుతి ఓజా సూచన



## మీకు, కేసీఆర్‌కు తేడా ఏముంది?

### 2 నెలల్లో రూ.10 వేల కోట్లు అప్పు చేశారు

ఇచ్చిన మాటకు కట్టుబడి..100 రోజుల్లోనే హామీలన్నీ అమలు చేసే దమ్ముందా?

కేసీఆర్ దత్తత గ్రామం చినముల్కనూరుకు ఒరగబెట్టిందేమీ లేదు: సంజయ్

# మహేశ్వరం అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి..

అత్యంత వెనుకబడిన నియోజకవర్గాల్లో మహేశ్వరం ఒకటి

ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసాతో, అభివృద్ధి చేసుకోవచ్చు నన్న ఆకాంక్షతోనే కాంగ్రెస్ లో చేరిక

దీప్ దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తీగల కృష్ణారెడ్డి, తీగల అనితా రెడ్డి





హైదరాబాద్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి తీగల అనిత హరినాద్ రెడ్డి నేతృత్వంలో మహేశ్వరము నియోజకవర్గం మీర్పేట టీకేఆర్ కాలేజ్ నుండి గాంధీభవన్ వరకు వేలాది మందితో భారీ కార్లు బైక్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీభవన్లో జరిగిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేర బాలకిషన్( బాలన్న ) నియోజకవర్గం సీనియర్ నాయకులు మర్యాద రాఘవేందర్ రెడ్డి , కోర్పోలు రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీల కు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి లు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా బ్రష్టు పట్టించి స్థానిక సంస్థలకు అధికారులు లేకుండా, ఉత్సవ విగ్రహాలుగా గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తయారు చేశారని విమర్శించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బాగు చేస్తాడనే విశ్వాసంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు . రంగారెడ్డి జిల్లాతో పాటు మహేశ్వరం నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిపోయిందని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన భరోసాతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందని తీగల కృష్ణారెడ్డి, తీగల అనిత రెడ్డి లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీలు చిలుక మధుసూదన్ రెడ్డి, చిగురింత పారిజాత నరసింహారెడ్డి , టిపిసిసి సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి, కందుకూరు మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి లతోపాటు తుక్కుగూడ మున్సిపాలిటీ మీర్పేట బడంగ్ పేట కార్పొరేషన్ కార్పొరేటర్లు సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్ సీనియర్ నాయకులు ఆకుల అరవింద్ కుమార్ నల్లకి ధనరాజ్ గౌడ్.. పున్న గణేష్ నేత..సామిడి గోపాల్ రెడ్డి.. మాజీ జెడ్పిటిసి బంగారు సత్యనారాయణ కందుకూరు మహేశ్వరం మండల నాయకులు సరికొండ మల్లేష్ పాండు కూనా యాదయ్య లతోపాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

పరీక్ష రాయనున్న 9.80 లక్షల మంది

1,521 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

ప్రతీ కేంద్రంలోనూ సీసీ కెమెరాలు

ఈసారి ప్రశ్న పత్రాల్లో తప్పులు రావు

ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శ్రుతి ఓజా సూచన



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు మొదలుకానున్నాయి. మార్చి 19 వరకూ జరుగుతాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే ప్రాక్టికల్స్ పూర్తయ్యాయి. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 9,80,978 మంది హాజరవుతున్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 4,78,718 మంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,02,260 మంది ఉన్నారు. రెండో ఏడాది ప్రైవేటుగా పరీక్షలు రాసేవారు 58,071 మంది ఉన్నారు. ఈ ఏడాది కొత్తగా ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ కూడా నిర్వహించారు. ఈసారి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకూ తావులేకుండా ఇంటర్ బోర్డ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పేపర్ లీకేజీకి ఏమాత్రం అవకాశం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయి అధికారులను మరింత అప్రమత్తం చేశారు. గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సిబ్బందిని విధులకు దూరంగా ఉంచారు.

**1,521 పరీక్ష కేంద్రాలు...**

ఇంటర్ పరీక్షలకు 1,521 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీలను, ప్రభుత్వ ఆధీనంలో ఉండే 407 కాలేజీలను, 880 ప్రైవేటు కాలేజీలను పరీక్ష కేంద్రాలకు ఎంపిక చేశారు. 1521 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, ఇదే సంఖ్యలో ప్రభుత్వ అధికారులను పరీక్షలకు వినియోగిస్తున్నారు. 27,900 మంది ఇన్విజిలేటర్లు పరీక్ష విధుల్లో ఉండబోతున్నారు. 200 సిట్టింగ్ స్క్వాడ్లు, 75 ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దించుతున్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించారు.

**రంగంలోకి అన్ని విభాగాలు..**

పరీక్షలు రాసే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక వైద్య సదుపాయాలు, ఒక నర్సును అందుబాటులో ఉంచాలని కలెక్టర్లు ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144వ సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ప్రశ్నపత్రాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే తెరుస్తారు.

# సింగరేణి కార్మికులకు కోటి ప్రమాద బీమా

ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 40 లక్షల వరకు

యూనియన్ బ్యాంక్‌తో సంస్థ ఒప్పందం

అధికారిక కార్యక్రమంలో ప్రతిపక్షంపై దాడి

దుమ్మెత్తిపోసేందుకే ప్రాధాన్యం

రేవంత్ తీరుపై పరిశీలకుల విస్మయం

సింగరేణి కార్మికులకు కోటి బీమా

యూనియన్ బ్యాంక్‌తో సంస్థ ఒప్పందం



హైదరాబాద్, ఫిబ్రవరి 26 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తాను మాట్లాడుతున్నది రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలోనన్నది మరిచిపోయి.. పీసీసీ అధ్యక్షుడిగా గాంధీ భవన్‌లో మాట్లాడుతున్నాననుకొని ఫక్తు రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు చేస్తున్నారు. సచివాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. సింగరేణి సంస్థ, బ్యాంకులకు మధ్య జరిగిన ఒప్పందం నేపథ్యంలో సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి అసలు విషయాన్ని పక్కన పెట్టి పాత ప్రభుత్వంపై, ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోయడానికి ప్రాధాన్యమిచ్చారు. అధికారంలో ఉన్నవారు సచివాలయంలో ప్రభుత్వాధినేతగా.. పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేతగా వ్యవహరించాలి. ఇవన్నీ మర్చిపోయిన రేవంత్‌రెడ్డి కేవలం రాజకీయ విమర్శలు, గత ప్రభుత్వంపై తన అక్కసును వెళ్లగక్కడానికే సమావేశాన్ని ఉపయోగించుకున్నారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం తండ్రీ కొడుకులు, మామా అల్లుండ్లు తప్ప.. ఎవరూ వారితో ఏకీభవించలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ విమర్శలకు దిగారు. శాసనమండలిలో కల్వకుంట్ల కవిత, శాసనసభలో హరీశ్‌రావు లేదా కేటీఆర్, బహిరంగ సభల్లో కేసీఆర్.. ఈ నల్గురు తప్పితే వేరేవారు ఎవరైనా ఆమోదిస్తున్నారా అంటూ వ్యాఖ్యానించారు. తాము 70 రోజుల్లో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. తాము నియామక పత్రాలు ఇస్తుంటే.. వారి హయాంలోనే నోటిఫికేషన్లు, పరీక్షలు నిర్వహించామంటూ విమర్శలు చేస్తున్నారని, 'ఇన్ని చేసినోళ్లు.. అదికూడా మీరే చేసి ఉండవచ్చుకదా' అని విమర్శించారు. తెలంగాణను ఇచ్చింది, తెలంగాణను కాపాడేది, అభివృద్ధి పథంవైపు నడిపించేది, సంక్షేమ పథకాలను అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ.. అంటూ ఫక్తు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సింగరేణి కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమాకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం భాస్కర్‌రావు ఒక ఒప్పందంపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా, ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్‌బాబు, సీతక్క, తుమ్మల, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక లోకానికి చరిత్రాత్మకమైన రోజు: భట్టి**

సింగరేణిలో రూ. కోటి ప్రమాద బీమా పథకం సంస్థలోని 43 వేల మందికి వర్తిస్తుందని, ఇది చరిత్రాత్మకమైన రోజని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రూ. కోటి ప్రమాద బీమా అమలు చేస్తున్న ప్రభుత్వం తమదేనని అన్నారు. సింగరేణి కార్మికులను కాపాడుకోవాలని ప్రభుత్వం రూ.కోటి ప్రమాద భీమా తీసుకొచ్చినట్టు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణిలో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు రూ. 25 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించామని తెలిపారు.

## లక్ష్యం సాధించాల్సిందే..

సూచించారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన పలు గనులపై జరిమానాలు విధించారని, ఆ జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. టీఎస్ఎండీసీతోపాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి తిష్ట వేశారని, కొందరిపై ఆరోపణలున్నాయని, వారిని వెంటనే బదిలీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావు

అమీర్‌పేట గురుద్వారా, బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం మీదుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా అమీర్‌పేటలో జరిగిన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలవకున్నా నష్టమేమీ ఉండదన్నారు.

## మేమొస్తే 'అగ్నిపథ్' రద్దు: ఖర్గే

మారింది. అగ్నివీర్‌లు నాలుగేళ్ల తర్వాత ఉద్యోగాలు కోల్పోయి నడి రోడ్డుపై నిల్చుంటారు. సామాజికంగానూ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటారు" పేర్కొన్నారు. సైనిక అభ్యర్థుల పోరాటానికి మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. సైన్యంలో చేరేందుకు యువత కన్న కలలను అగ్నివీర్ పథకంతో బీజేపీ చిదిమేసిందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. "కేంద్రానికి కొంత జీతభత్యాల చెల్లింపులు ఆదా అవుతాయి తప్పితే ఈ పథకంతో ఎవరికి ఎలాంటి ఉపయోగం లేదు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలెట్ అభిప్రాయపడ్డారు. అగ్నివీర్ కింద సైన్యంలోకి తీసుకునే యువతలో నాలుగేళ్ల తర్వాత అత్యంత ప్రతిభ కనబరిచిన 25 శాతం మందినే 15 ఏళ్ల శాశ్వత కమిషన్‌లోకి తీసుకుంటామని కేంద్రం ప్రకటించడం తెలిసిందే.

## ఖమ్మం నుంచే పోటీ చేస్త!

### పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హన్మంతరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ టికెట్ తనదేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడి నుంచే పోటీచేసి తీరుతానని పీసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత వీ హన్మంతరావు స్పష్టంచేశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'హన్మంతన్నా నువ్వే పోటీచేయాలి' అని అక్కడి ప్రజలు కోరుతున్నారని, రాజీవ్‌గాంధీ ఉన్ననాటి నుంచి ఆ ప్రాంత ప్రజలతో మమేకమై పనిచేస్తున్నానని చెప్పారు. 'బీసీలకు చట్టసభల్లో సముచిత న్యాయం ఉండాలంటారు, బీసీ కులగణన జరగాలని చెప్తారు, మరి బీసీ నేతలకు సీట్లివ్వరా? బీసీలంటే ఓట్లేసే మిషన్లేనా? ఇంకా ఎన్నిరోజులు ఓపికగా భరించాలి? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం లోక్‌సభ టికెట్ అడుగుతున్న, కొత్తగా వచ్చినవాళ్లకు సీట్లిస్తామంటే ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏమిటి? అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో కూడా పట్టుకొని ఉన్నానని గుర్తుచేశారు. తొలుత పార్టీలో రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించినా, పీసీసీ అధ్యక్షుడయ్యాక ఔట్‌రైట్ సపోర్టు చేశానని చెప్పారు. తనలా పార్టీ కోసం పనిచేసినవాళ్లు జాతీయస్థాయిలో కూడా ఎవరూ ఉండరని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సీట్లు కాకుండా ఉన్న సీట్లన్నీ అప్పర్ క్లాస్ వాళ్లే తీసుకుంటున్నారని, మరి బీసీలకు సీట్లివ్వరా అని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో పోటీ చేస్తానంటే టికెటివ్వలేదని, ఇప్పుడు ఊరుకునే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. ఊరుకుంటే న్యాయం జరిగేలా లేదని పేర్కొన్నారు.

**1990లోనే సీఎంను అయ్యేవాడిని..**

పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా 1990లోనే తనను ముఖ్యమంత్రిని చేయాలని ఆనాడే రాజీవ్‌గాంధీ అనుకున్నారని, ఆనాడు తన వయసు కేవలం 41 ఏండ్లేనని, అప్పటి పార్టీ సీనియర్లు అడ్డుకున్నారని వీ హన్మంతరావు గుర్తు చేశారు. ఇప్పుడేమో వయసు మీదపడినా అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోని పరిస్థితులను బయటకు చెప్తే.. 'కడుపు కోసుకుంటే పేగులు బయటపడ్తాయి' అన్నట్టుగా ఉంటుందని నర్మగర్భంగా చెప్పుకొచ్చారు. అందుకే తాను ఎక్కువగా మాట్లాడటం లేదని చెప్పారు. ఇటీవల పార్టీ తరఫున రాజ్యసభ స్థానాన్ని కూడా అడగలేదని, ఖమ్మం సీటే కావాలని ఆనాడే అడిగానని, ఇప్పుడూ అడుగుతున్నానని చెప్పారు. టికెట్ అడిగేందుకు తనకు అన్నిరకాల అర్హతలు ఉన్నాయని వీహెచ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తనకే న్యాయం జరగకపోతే ఇక కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు.



## మీకు, కేసీఆర్‌కు తేడా ఏముంది?

### కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన సంజయ్

కోహెడ (హుస్నాబాద్)/ కరీంనగర్ టౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తే, వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డారు. తెలంగాణకు కేంద్రం నయా పైసా సాయం చేయలేదంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. మలిదశ ప్రజాహిత యాత్రలో భాగంగా సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి కేంద్రంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నరేంద్ర మోదీ పాలనలో తెలంగాణకు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులిచ్చిందని, అసలు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పాలన సాగుతోందంటే మోదీ ఇస్తున్న నిధుల పుణ్యమేనని అన్నారు. కాంగ్రెస్‌కి దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బండి సవాల్ విసిరారు. 'కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా ఏముంది? 10 ఏళ్లలో బీఆర్ఎస్ రూ.5 లక్షల కోట్ల అప్పు తెస్తేం మీరు 2 నెలల్లోనే రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చారు'అని కాంగ్రెస్‌ను విమ ర్శించారు. 'వంద రోజుల్లోనే 6 గ్యారంటీలన్నీ అమలు చేస్తానన్నారు, 75 రోజులు దాటిపోయా యి. రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు ఎకరాకు రూ.15 వేలు, మహిళలకు నెలనెలా రూ.2,500, ఆసరా పెన్షన్ రూ.4 వేలు ఇస్తానన్న హామీ ఎందుకు అమలు చేయడం లేదు'అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం తెలంగాణలో 2 లక్షల 40 వేల ఇళ్లు మంజూరుచేస్తే ఒక్క ఇల్లు కూడా కట్టివ్వకుండా మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు.

# ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాల భర్తీ

## యూనివర్సిటీల అభివృద్ధిపై త్వరలో వీసీలతో సమావేశం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26.. విద్యార్థి, నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో " తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ " అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ఓయూ ఆర్ట్స్ కళాశాల లో సోమవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ, సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీల అభివృద్ధికై త్వరలోనే వీసీలతో ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 19 వేల ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేశామని, అలాగే 11 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని కూడా వేస్తామన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య గురుకులాల పేరుతో విద్యాసంస్థలను ప్రారంభించిన గత ప్రభుత్వం భవనాలను నిర్మించకుండా మౌలిక వస్తువులను కల్పించకుండా, ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఆ గురుకుల విద్యాసంస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. టీఎస్పీఎస్సీ ద్వారా ప్రశ్నాపత్రాలను లీకు చేయించి విద్యార్థులతో, వారి కుటుంబాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమా డిందన్నారు. గత ప్రభుత్వం విద్యా, వైద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వివరించారు. యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా, నియామకాలు చేపట్టకుండా కెసిఆర్ ప్రభుత్వం నిర్వీర్యపరిచిందన్నారు . ఆరు లక్షల 87 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం మోయలేని భారం మోపిందన్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేశామని, సంపద సృష్టించామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం ఆ అప్పుల నిధులను తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఉపయోగించుకున్నారని చెప్పారు. అద్దాల మేడలు నిర్మించడం, వెలుగు జిలుగులను ప్రదర్శించడం అభివృద్ధి కాదన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ప్రగల్బాల్ పలికారని, అయితే రాష్ట్రంలో పేదరికం , నిరుద్యోగం ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఇక నీళ్ల విషయానికొస్తే తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసేలా కృష్ణానది జలాలను ఆంధ్రకు పోయేలా ఆంధ్ర తో స్వార్థపర ఒప్పందం, కేంద్రంతో సైలెంట్ గా ఉండడం కెసిఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. గోదావరి నదిపై రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి అక్రమంగా కెసిఆర్ కుటుంబం వేల కోట్లు రూపాయలు అర్జించింది అన్నారు. చిన్న ఇల్లు కట్టేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్మిస్తామని, కానీ ఇంజనీర్ నని, తానే మేస్తిరినని చెప్పుకుంటూ అక్రమ సంపాదన కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి లక్ష కోట్ల రూపాయలను వృధా చేశారు అన్నారు. దీంతో తెలంగాణ ప్రజలపై ఎంతో ఆర్థిక భారాన్ని కెసిఆర్ ప్రభుత్వం మోపిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రగతి భవన్ ను ప్రజాభవన్ గా మార్చి సామాన్యులు కూడా ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులను కలిసే విధంగా తాము పనిచేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఒక స్వేచ్ఛ, ఒక లౌకిక, ఒక ప్రజా ప్రభుత్వం అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కెసిఆర్ వర్గం ఆక్రమించుకున్నారని, ఆ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఒక్క రెవిన్యూ శాఖలోనే రెండు లక్షల 45 వేల ఫిర్యాదులతో దరఖాస్తులు అందాయన్నారు. వచ్చే మార్చి ఒకటో వారంలో ఈ ఫిర్యాదుల పరిష్కారం ఉంటుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఎన్ని లక్షల కోట్లు, ఎన్ని వేల ఎకరాలు కొల్లగొట్టారో త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో యూనివర్సిటీకి ఎన్నో మార్లు వచ్చిన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఓయు కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఒక మంత్రి కూడా ఓయుకు ఎందుకు రాలేకపోయారని ప్రశ్నించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక మంత్రి ఓయు కు స్వేచ్ఛగా రాగలుగుతున్నారని వివరిస్తూ ఇది ప్రజా ప్రభుత్వం కనుకనే పదేళ్ల తర్వాత ఒక మంత్రి ఓయుకు రాగలిగారని వివరించారు. సదస్సుకు కీలక ఉపన్యాసకులుగా హాజరైన ప్రొ. ఎం. కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, విద్యార్థులు ఆకాంక్షలు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా గత ప్రభుత్వ కాలంలో అమలు కాలేదు అన్నారు. ప్రత్యేకించి విద్య , వైద్య రంగాలతో పాటు ఎంప్లాయ్మెంట్, చేతివృత్తులు హస్తకళల మొదలైన రంగాలు పూర్తిగావిస్మరించబడ్డాయన్నారు. అంతకుమించి ప్రజలు ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం కోరుకున్నారని ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ మార్పు జరిగిందన్నారు. తెలంగాణను కోరుకున్నది కేవలం భౌగోళిక తెలంగాణ కోసమే కాదని సామాజిక తెలంగాణ కావాలని ప్రజలు ఆశించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఊహించని రీతిలో తెలంగాణలో విధ్వంసం జరిగిందన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఎజెండా ఎంతో కీలకమని ఇందులో 6 గ్యారంటీలే కాకుండా 7 గ్యారెంటీగా ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజా ప్రభుత్వ ఎన్నిక ప్రక్రియలో సామాజిక ఉద్యమాలు, గద్దర్ లాంటి ఉద్యమకారులు ఎంతో కీలకంగా పని చేశారన్నారు. సామాజిక ఉద్యమాలు, సామాజిక మార్పు, ప్రజాస్వామిక ప్రక్రియతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మూడు రోజుల జాతీయ సదస్సు తెలంగాణ ప్రగతికి దోహదపడుతుందని ఆయన చెప్పారు. ఓయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డి .రవీందర్ యాదవ్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన పునర్నిర్మానంపై సమీక్షించుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఓయూ నిధుల కొరతతో ఒకవైపు నియామకాలు లేక మరొకవైపు అల్లాడుతుందని వివరించారు. 1265 పర్మినెంట్ ఫ్యాకల్టీ కి ప్రస్తుతం 365 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. ఖాళీల స్థానంలో కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులతో బోధన సాగిస్తున్నామని చెప్పారు. అందువల్ల ప్రభుత్వం నిధులు సరిపోను కేటాయించి నియామకాలు చేపట్టాలని విసి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పీహెచ్డీ విద్యార్థులు పరిశోధనలు చేసేందుకు గాను సీఎం ఫెలోషిప్ ను ప్రవేశపెట్టాలని మంత్రికి విసి విజ్ఞప్తి చేశారు . 21 పాయింట్ ఎజెండాతో ఓయూ ను ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. సదస్సుకు హాజరైన ప్రముఖ పాత్రికేయులు కే. రామచంద్ర మూర్తి మాట్లాడుతూ ఏ నినాదాలతోటైతే అధికారంలోకి వచ్చిన కెసిఆర్ తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో వాటిని మర్చిపోయారని తెలిపారు. విద్య వైద్యం ఉపాధి రంగాలను పూర్తిగా కెసిఆర్ విస్మరించారని విమర్శించారు. గురుకుల విద్య పేరుతో ఒక షో మాత్రమే చేశారని వాటి నాణ్యత విస్మరించారన్నారు. గత ఐదేళ్లుగా ఆంధ్రలో పరిపాలిస్తున్న జగన్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని వివరించారు. సోషియాలజీ జాతీయ సదస్సు ఉద్దేశాలను లక్ష్యాలను గురించి సెమినార్ డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్ వివరించారు. సదస్సు లో ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె అర్జున్ రావు, సోషియాలజీ డిపార్ట్ మెంట్ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, సెమినార్ కో డైరెక్టర్ డాక్టర్ రామ్ బీనవేని షెఫర్డ్, సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ జి నాగయ్య, ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ, ప్రొఫెసర్ చెన్న బసవయ్య , డాక్టర్ టి శ శ్రీధర్ ఏ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు వివిధ యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు హాజరై తమ పరిశోధనా పత్రాలు సమర్పించడంతో పాటు చర్చల్లో పాల్గొన్నారు.





### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థుల సమస్యలపై వినతి

సికింద్రాబాద్ వార్త మిర్రర్, ఫిబ్రవరి 26 ...ఉస్మానియా యూనివర్సిటీకి మొదటిసారి విచ్చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రీసర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ యూనివర్సిటీలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా యూనివర్సిటీ సమస్యలు, విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ ఫెలోషిప్లు, మెస్ బకాయిలు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రిని నరసింహ కోరారు. అందుకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి నిరుద్యోగ సమస్యలు గురించి సానుకూలంగా స్పందించడమే కాకుండా , విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టి కూడా తీసుకువెళ్తానని హామీ ఇచ్చి అలాగే త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో ఓయూ కాంగ్రెస్ నాయకుడు పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ ఘనంగా సన్మానించారు.



### బొమ్మలరామారంలో ఘనంగా
### సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని గవర్నమెంట్ కాలేజీలో సద్గురు సేవాలాల్ మహారాజు 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విద్యార్థులు ఘనంగా జరిగింది నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, తిరుమలగిరి సర్పంచ్ అశోక్ నాయక్, తిమ్మాపూర్ ఎంపీటీసీ శ్రీహరీ నాయక్, ఈశ్వర్ , నాయకులు విద్యార్థులను ఉద్దేశించి సేవలాల్ మహారాజ్ యొక్క త్యాగాలను, సేవలను వారి యొక్క ఆశయాలను వారి యొక్క జీవన విధానాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది, బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు అరుణ్ నాయక్,మురళి కుమార్,కిషన్, తదితరులు పాల్గొన్నారు




### రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రికి గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సెమినార్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను నిర్లక్ష్యం చేసిందని యూనివర్సిటీ రిక్రూట్మెంట్ బోర్డు పేరిట కాలయాపన చేసి ఎక్కడ పోస్టులు భర్తీ కాకుండా విద్యాలయాలను నిర్వీర్యం చేసే విధంగా గత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రజా ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను పాత విధానంలోనే భర్తీ చేయాలని ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను కూడా భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ తరఫున మంత్రిని వినతి పత్రం అందజేయడం జరిగింది. దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా విశ్వవిద్యాలయాలలో త్వరలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఓయూ నాయకులు సతీష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులు ప్రజలతో స్నేహబంధం కలిగి ఉండి రక్షణ కల్పించాలి
### సంస్థాన్ నారాయణపురం ఎస్సైని కలిసి సన్మానించిన
### హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

ఎల్బీనగర్ ,26 ఫిబ్రవరి మునుగోడు నియోజకవర్గం లోని మస్తాన్ నారాయణపురం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగన్ ని స్థానిక మల్లారెడ్డి గూడ గ్రామం నారాయణపురం మండలం నివాసి ,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ నర్రి స్వామి కురుమ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో స్నేహబంధం ఏర్పర చుకొని ప్రేమ ఆత్మీయతతో శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగన్ కి హార్థిక శుభాకాంక్షలు చెప్పారు. నారాయణపురం మండల ప్రజలందరికీ శాంతిభద్రతలు కల్పించడం కీలకపాత్ర పోషించాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో అనేకమంది తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










### మహబూబ్నగర్ జిల్లా కమిటీ నూతన నియామకాలు
### జలనీల రామకృష్ణ గృహ ప్రవేశానికి హాజరైన రజక నాయకులు

మహబూబ్నగర్, వార్త మిర్రర్ :మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనం యందు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజు ,యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ ,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన మాటలను సాకారం చేసుకోవాలని కోరారు. నూతన నియామకంలో భాగంగా మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జలనీల చంద్రమౌళి ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రుద్రారం సత్యం ,మహబూబ్నగర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మడేలయ్య నగేష్ లను నియామిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. రాజు వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను ఎస్సీ రిజర్వేషన్ కోసం పాటుపడతామని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పని చేస్తామని వారన్నారు. నూతన సభ్యులకు జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు మహబూబ్నగర్ పట్టణంలో ద్వారకపుడి బైపాస్ లో కేతూరి సరిత రామకృష్ణ దంపతులు నిర్మించుకున్న నూతన ఇంటి గృహప్రవేశానికి రాష్ట్ర కమిటీ మహబూబ్నగర్ జిల్లా కమిటీ హాజరై కేతూరి సరిత రామకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి ఆదిత్యాన్ని స్వీకరించడం జరిగింది. కార్యక్రమానికి హజరైన వారిలో జిల్లా యూత్ కార్యదర్శి సిహెచ్ మనోహర్ సభ్యులు రఘు భాగన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ పెద్దలు,నాయకులకు
### కార్యకర్తలకు ధన్యవాదాలు..డిప్యూటీ మేయర్ దంపతులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26....కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మమ్ములను పార్టీ లో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప దాస్ మున్షి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అంబర్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదమ్ సంతోష్, మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసి యుద్దీన్ కి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరికి ప్రత్యేక ధాన్యవాదలను నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి తెలిపారు.




### శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగీలం దియా' ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాది కొత్తగూడెం, ఫిబ్రవరి 26, వార్త మిర్రర్ :ఎనిమిది నెలల పాటు , ఐ ఐ టి ఏ మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగీలం దియా ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన దియా జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమని అన్నారు.పోలీస్ జాగిలం దియా కు హ్యాండ్లర్ గా వ్యవహారిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మహేందర్ మరియు ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు,సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 11 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాగిలాల సంరక్షణ,వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి,ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



### కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసి
### ఇంకో పార్టీలో చేరాలి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్పల్లి: ఫిబ్రవరి 26: (వార్త మిర్రర్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లు పార్టీ మారాలనుకుంటే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, ఇద్దరు కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్ కుమార్, సంతోష్ రాథోడ్ వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు రాధ బాలకృష్ణ, లక్ష్మమ్మ రామ్ రెడ్డి, శ్వేత పాండురంగారెడ్డి, శ్రీనాథ్, అశోక్, గోపాల్, చంద్రమౌళి, కో ఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి ఉన్నారు.



## మేడారం జాతరను ఒంటిచేత్తో నడిపించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క కి పాదాభివందనాలు

**సుమారుగా కోటిన్నరకు పైగా వచ్చిన భక్తులకు అత్యున్నత సదుపాయాలు**

**కల్పించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఆసియా ఖండంలోని అతి పెద్ద గిరిజన జాతర మేడారం కుంభమేళాను**

**విజయవంతం చేసిన అధికార యంత్రాంగానికి**

**ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు**

**ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

తాడ్వాయి, ఫిబ్రవరి 26, వార్త మిర్రర్ సోమవారం రోజున తాడ్వాయి మండల మేడారం నందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ఆసియా ఖండంలోని అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరను ఒంటి చేత్తో నడిపించి విజయవంతం చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు. దనసరి సీతక్క కి పాదాభివందనాలు తెలియజేస్తున్నా అని, అలాగే గత వారం రోజుల నుండి మేడారంలోని భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించిన అధికార యంత్రాంగానికి, మేడారం జాతర యొక్క విశిష్టతను, ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిపిన ప్రింట్ %ఢ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు.



## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 26,వార్త మిర్రర్ :కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ అనారోగ్య కారణాలతో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వరరావు కుటుంబానికి ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో చెక్కు రూపంలో 60,000/-రూపాయల నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,కార్యాలయ సూపరింటెండెంట్లు సత్యవతి,శ్రీనివాస్ మరియు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ చట్టం సవరించి కార్యదర్శి పని భారం తగ్గించాలి

**గ్రామ పంచాయతీలకు ప్రతినెల నిధులు విడుదల చేయాలి**

**మీరు దొడ్డి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎం.ఏ ఫహీం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఏమైనా ఉంటే అది గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగం. గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగం చేయాలంటేనే హడలిపోయే స్థితి తెలంగాణలో ఏర్పడింది అని అన్నారు తెలంగాణలో ఏర్పడింది పంచాయతీరాజ్ చట్టం 2018 గ్రామ పంచాయతీ కార్యదర్శిని బానిస కంటే హీనంగా మార్చివేసింది అన్నారు .50 కి పైగా పంచాయతీ రిజిస్టర్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించబడ్డాయని.పంచాయతీరాజ్ చట్టంలో గ్రామ కార్యదర్శి కేటాయించిన విధులలో అత్యధిక శాతం నిధులు అంశాలతో ముడిపడినది కానీ చట్టంలో గ్రామ కార్యదర్శికి ఎటువంటి ఆర్థికపరమైన చెక్ పవర్ ఇవ్వలేదని అన్నారు..ఎం ఎ ఫహీం జిల్లా పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీలో ప్రతి ఆర్థికపరమైన పనుల నిర్వహణలో గ్రామ కార్యదర్శుల పైన ఒత్తిడి చేసి పనులు చేయకపోతే సస్పెన్షన్ షోకాస్ అని బెదిరింపులకు గురిచేస్తూ పనులను చేయిస్తున్నారు గ్రామ కార్యదర్శికి వచ్చే ప్రతి నెల జీవితంలో సగానికి పైగా వేతనాన్ని గ్రామ గ్రామ పంచాయితీ నిర్వహణలో ఖర్చులు చేస్తూ అత్యంత దయనీయ స్థితికి దిగజారిపోయారు గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవి ముగిసినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ ఆర్థిక భారం మొత్తం వారి భుజస్కందాల పైన పడిందని గ్రామం పంచాయతీలో పలు నెలల నుంచి నిధులు లేకపోయినప్పటికీ కార్యదర్శులు అప్పులు చేస్తూ పంచాయతీల ఆర్థిక భారాన్ని మోస్తూ విధులు నిర్వహిస్తున్నారు అని అన్నారు చిన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి ల లో 90% పైగా గ్రామ కార్యదర్శి అప్పులపాలై దారుణ స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో కొత్త పంచాయతీరాజ్ చట్టం తెచ్చి పంచాయతీ మోయలేని భారమైన విధులు కేటాయించారు పని ఒత్తిడి వల్ల ఇప్పటివరకు 42 మంది కార్యదర్శులు మరణించారుఅని కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎం.ఏ ఫహీం అన్నారు.



## డిగ్రీలో సత్తా చాటిన హబ్సిగూడ ఓబిఎస్ కాలేజ్ విద్యార్థులు వీరే

ఉప్పల్: ఫిబ్రవరి 26: (వార్త మిర్రర్ న్యూస్): ఇటీవలే నిర్వహించిన డిగ్రీ పరీక్షల ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. అందులో ఉప్పల్ పరిధిలోని హబ్సిగూడ ఓబిఎస్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వారి మార్కులతో అందరితోనూ శభాష్ అనిపించుకున్నారు. బీకాం విద్యార్థి ఆయుష్ మిశ్రా కంప్యూటర్ అప్లికేషన్స్ లో 9.28 జీపీఏ, బిబిఏ విద్యార్థులు ఉమాదేవి 9.24 జీపీఏ, తేజావత్ శ్రీకాంత్ 9.16 జిపిఏ ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం పథకాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ కృష్ణ కవిత మాట్లాడుతూ కళాశాలకు పేరు తెచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు జోసెఫ్ జాన్, విశ్వనాథ్ శర్మ, రామకృష్ణారెడ్డి, శివకుమార్, తేజస్వి, శామ్యూల్, కళాశాల సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీధర్ రెడ్డి, సౌజన్య, శ్రీమణి ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 26: (వార్త మిర్రర్ న్యూస్): ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం భీమ్ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు, వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భీమ్ భరత్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. భీమ్ భరత్ మాట్లాడుతూ మరో వారం రోజుల్లో మండల, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు భారీగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ దంపతులు వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిత్యం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, కౌన్సిలర్లు వాణి ప్రకాష్, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, రాములు, సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎజాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్, మహబూబ్ హుస్సేన్, నాయకులు అనంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పెంటయ్య, మల్లికార్జున్, ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, పూర్ణ, నటరాజ్, మధు, నిఖిల్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం రోజున మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో అతివేగంగా వస్తున్న లారీ ఢీకొని మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన మంత్రి స్వామి (56) వలిగొండ మెయిన్ రోడ్డులో తన సొంత టివీఎస్ ఎక్స్ఎల్ వాహనం పై పనులు ముగించుకొని వస్తుండగా కామాక్షి జువెలరీ షాప్ సమీపంలోకి రాగానే అశోక్ లేలాండ్ లారీ వేగంగా వస్తూ వెనుక వైపు నుండి ఢీకొట్టగా టైర్ కింద పడి తలకు బలమైన గాయం కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ ఐ డి మహేందర్ లాల్ తెలిపారు.



## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి:-26 (వార్త మిర్రర్) శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో మూఢత్వాన్ని నిర్మూలించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ అన్నారు. సోమవారం స్థానిక మిర్యాలగూడలోని శాస్త్ర పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన కీజ్ పోటీల బహుమతుల ప్రధాన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలనకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వ్యాస రచన పోటీలలో శాస్త్ర హై స్కూల్ ప్రథమ బహుమతి, ఎస్ ఆర్ డి జి పాఠశాల ద్వితీయ బహుమతి, ఆదిత్య తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఫిజి పోటీలలో ప్రథమ బహుమతి శాస్త్ర హై స్కూల్ ద్వితీయ బహుమతి ఆర్యన్ హైస్కూల్, తృతీయ బహుమతి ఎస్ వి మోడల్ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో శాస్త్ర పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి,సింధు,డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమడబోయిన అర్జున్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,సామాజిక వేత్త డాక్టర్ రాజు, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య,జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చిత్రకారుడు విజయ్ ప్రదర్శించిన చిత్రాలు విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గాయకులు జె శ్రీనివాసచారి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ,మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి ఎస్సీ కాలనీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూరు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,జంగం శంకరయ్య,సిరికొండ జహంగీర్,మాజీ ఉప సర్పంచి కందుల నరేష్,గ్రామ పెద్దలు కందుల శంకరయ్య,కందుల బాలయ్య,కందుల యాదయ్య,కందుల శ్రీను,కందుల మహేష్,కందుల నరసింహ,కందుల యాదయ్య,కందుల అంజయ్య,కదిరేణి స్వామి,దుబ్బ నరసింహ,కందుల యాదయ్య,దుబ్బ మహేష్,కదిరేణి మురళి,గాడిపల్లి మల్లయ్య,గాడిపల్లి యాదయ్య,గాడిపల్లి కృష్ణ,గాడిపల్లి రమేష్,సుక్క యాదయ్య,తాటికాయల సుదర్శన్,సుంకరి కృష్ణ,కోమ్ము రాజు,కందుల కిష్టయ్య,బిక్షపతి,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భవాని శంకర స్వామిబ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో వచ్చేనెల మార్చి 8 నుండి 10వ తేదీ వరకు జరగనున్న శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆలయ అవరణలో సోమవారం ఇందురు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులులక్ష్మారెడ్డిలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్, పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య,సిరికొండ జాంగిర్, పంతంగి రాజు ,గాడిపల్లి యాదయ్య,కందుల శ్రీను,కందుల మహేష్,కదిరేణి మురళి,కందుల శంకరయ్య, యాదయ్య,భాస్కర్, బాలరాజు,రమేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## "ఓయూకు పూర్వ విద్యార్థి రికార్డు స్థాయి విరాళం"



ఓయూ పూర్వ విద్యార్థి గోపాల్ టి.కె. కృష్ణ ఐదు కోట్ల భారీ విరాళం ప్రకటించారు. సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26... తాను చదువుకున్న విద్యాసంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ..ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఆధునిక తరగతి గదుల సమూహ నిర్మాణానికి ఐదుకోట్ల రూపాయల విరాళాన్ని అందిస్తానని ప్రకటించారు. టి.కె.ఎస్ ఆచార్య, టి.కె రాజమ్మాళ్ కుమారుడైన గోపాల్ టి.కె కృష్ణ హైదరాబాద్ మథడిస్ట్ బాయ్స్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో 1963లో ప్రథమిక, సెకండరీ విద్య పూర్తి చేశారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాల నుంచి 1968 లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడయ్యాడు. అంచలంచెలుగా ఎదిగిన ఆయన... 106ఏళ్ల ఉస్మానియా చరిత్రలో వ్యక్తిగతంగా రూ.5 కోట్ల భారీ విరాళాన్నిప్రకటించి తన ఉదారతను చాటుకున్నారు. విద్య పట్ల తనుకున్న అంకిత భావాన్ని చూపి చారిత్రక మైలురాయిని నెలకొల్పారు. ఈ సందర్భంగా సెమినార్ హాల్‌కు ప్రొఫెసర్ వీఎం గాడ్గిల్ ఆడిటోరియంగా పేరు పెట్టాలని గోపాల్ టి.కె కృష్ణ విజ్ఞప్తి చేశారు. విద్యార్థిగా తమను ఉన్నతంగా తీర్చిదిద్దన నాటి అధ్యాపకుల పేరుతో కమిటీ హాల్ కు ప్రొఫెసర్ అబిద్ అలీ పేరును ఆయన సూచించారు. తన కలలను సాకారం చేయటంలో ఎలక్ట్రికల్ విభాగం నిర్ణయాత్మకమైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అంచనా ప్రకారం ప్రాజెక్ట్ వ్యయం రూ. 9.95 కోట్లు ఇందులో సింహభాగం కృష్ణ ఇవ్వటం ఆనందంగా ఉందని ఉపకులపతి ప్రొఫెసర్ డి.రవీందర్ అన్నారు. ఉస్మానియా ఫౌండేషన్ ద్వారా ఓయూకు భారీగా విరాళాలు, విజ్ఞాన సహకారం అందుతోందని అన్నారు. వ్యక్తిగత హోదాలో టి.కె కృష్ణ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు.యూనివర్శిటీలో మౌళిక వసతుల అభివృద్ధికోసం ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి సహకారానికి... యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. టి.కె. కృష్ణ స్పూర్తితో పూర్వ విద్యార్థులు తాము చదివిన విద్యాసంస్థ ప్రగతి కోసం సంపూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారీ విరాళం ఇవ్వటం ద్వారా గోపాల్ టి.కె కృష్ణ ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో శాశ్వత అధ్యాయాన్ని లిఖించుకున్నారని ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ అభినందించారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యా నాయక్, ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ కృష్ణ సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా కొప్పుల యాదిరెడ్డి నియామకం



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన కొప్పుల యాదిరెడ్డి జిల్లా కార్యదర్శిగానియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వర్కట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగాయువమోర్చా మండల అధ్యక్షునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రామన్నపేట యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యత నిర్వహించడం జరిగిందని ఇప్పుడు జిల్లా కార్యదర్శిగా నియమించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి నా నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ అందరి సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ఘనంగా హజ్రత్ జిందేషా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు

వార్త మిర్రర్, చింతపల్లి ఫిబ్రవరి 26 మండల పరిధిలోని గొడకొండ్ల ( మాల్ ) వెంకటేశ్వర నగర్ గ్రామ పరిధిలోని కృష్ణ వాటర్ పంప్ హౌస్ సమీపంలో గత 50 సంవత్సరాల క్రితం పూర్వీకులు నెలకొల్పిన హజరత్ జిందేషా మదర్ సాహెబ్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి . ఆదివారం రాత్రి హైదరాబాదు నుండి తీసుకువచ్చిన గంధం( సందాల్ )ను గ్రామంలోని పీర్ల కొట్టం వద్ద నుండి ఒంటెపై గ్రామంలో ఊరేగింపు చేసి సోమవారం ఉదయం దర్గాకు గంధం చేర్చారు. ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాల నుండి దర్గా వద్ద ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు కమిటీ నిర్వాహకులు నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా వివిధ ప్రాంతాల నుండి దర్గాను దర్శించుకునేందుకు భక్తులు వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి భక్తులు దర్గా వద్ద చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రెండు జిల్లాల పరిధిలో నెలకొని ఉన్న ఈ దర్గాకు గతంలో ఎంతో పేరు ప్రతిష్టలు పొంది ఉందన్నారు. సోమవారం భక్తులు న్యాజూలు ( కందూర్లు ) మొక్కుబడును చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు దర్గాను దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉరుసు ఉత్సవ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ వివిధ పార్టీల ముఖ్య



నాయకులు శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, మల్లోజు జగనా చారి , కిషన్,ముజావర్ నాయద్ సూరు సత్తయ్య, ఎస్ కే జహంగీర్, సూరు జంగయ్య, ఎండి రషీద్, ఎండి మదర్ హుస్సేన్, అక్బర్, ఇబ్రహీం, కానుకుర్తి శ్రీను, ఇక్బాల్, నజీర్, పాలకూరల్ల జంగయ్య, కృష్ణయ్య, సద్దాం, కాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఘనంగా వేముల విపుల్ కుమార్ జన్మదిన వేడుకలు

### హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### ఎమ్మెల్యే కుమారుడు విపుల్ కుమార్

### పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్

### పి ఎ సి ఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డిచిట్యాల

వార్తా మిర్రర్:వేలిమినేడు హనుమాన్ దేవస్థానంలో వెలిమినేడు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేముల విపుల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పి ఎ సి ఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి , కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి , కర్ధూరి మల్లారెడ్డి, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, వీరమల్ల మల్లేష్, ఆరూరి పాండు, మంకాల శ్రీను, దేవి రెడ్డి లింగారెడ్డి, కాటం గణేష్, అంతటి సాయి, బైకానీ స్వామి యాదవ్, దేశబోయిన లింగస్వామి, గోలి అరవింద్, తదితరులు పాల్గొన్నారు



## బీసీ హాస్టల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లలను ఉచితంగా పంపిణీ

### తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం

### అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్



దేవరకొండ ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో బీసీ గర్ల్స్ హాస్టల్ లో బిసి పొలిటికల్ యువజన జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులకు ఇంటర్ ఫస్టియర్ ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల దాత తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అందించడం జరిగింది. ప్యాడ్లను అందించడానికి ముఖ్య అతిథిలుగా బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ పాల్గొని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. బీసీ గర్ల్స్ హాస్టల్ ఇంటర్ ఫస్టియర్ ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు,మండల స్థాయిలో గొప్ప పేరు తెచ్చుకోవడం కోసం కష్ట పడాలని అన్నారు.బాగా చదివితే పై చదువులకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు కలగోని రమేష్, వార్డెన్ రేణుక, పచ్చిపాల మహేష్ యాదవ్, ఆంజనేయులు, సుధాకర్, లలిత తదితరులు పాల్గొన్నారు..



## కలిసి కదులుదాం మరోసారి మోడీని గెలిపిద్దాం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కొమరం భీమ్ క్లస్టర్, జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణంలో స్థానిక అంగడి బజార్లో భహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సభను విజయవంతం చేసిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రాయికల్ పట్టణంలో భీమన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు .బోగ శ్రావణిప్రవీణ్. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ఎంపీటీసీ ఆకుల మహేష్, సామల సతీష్, కునారపు భూమేష్, మంగళారపు లక్ష్మీ నారాయణ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడ కూతురు
## వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ముత్తు

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన సత్తయ్య పుట్టుకతోనే గుడ్డివారు. సత్తయ్యకు ముగ్గురు కుమార్తెలు కలిగి ఉన్నారు. అందులో పెద్ద కూతురు వివాహం గత కొన్ని రోజుల క్రితమే వివాహం అయింది. రెండవ కూతురికి కూడా పెళ్లి సంబంధం కుదరడంతో నిరుపేద కుటుంబానికి చెందిన సత్తయ్యఈ వివాహం ఎలా జరిపించాలని బాధపడుతూ మాల్ వెంకటేశ్వర్ నగర్ లో గల శ్రీ పడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తును ఆదివారం సాంప్రదించారు. ఆ నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు వెంటనే స్పందించి వివాహ ఖర్చులకోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేశారు. ఈ సందర్భంగా ముత్తు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో నీకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ ఫౌండేషన్ ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సహాయానికి ఆ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాలాంటి నిరుపేదలకు మరి ఎంతోమందికి మీకు తోచిన సహాయం అందజేసి అందరి దీవెనలు పొందాలని సత్తయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మాడుగుల శిరీష, కోశాధికారి పగడాల కళ్యాణ్, మొగిలి కిషన్, ఫౌండేషన్ సభ్యులు నాగరాజు, పరమేష్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నేరడుగొమ్ము ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ :విద్యార్థులు వారి జీవితంలో ఎంచుకునే లక్ష్యలను చేదించే దిశగా పయనించాలనీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుజాత అన్నారు.నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం నాడు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ప్రజా ప్రతినిధులు,అధికారులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వాళ్ల యొక్క విధులు నిర్వహించారు.ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా,ఉపాధ్యాయులుగా వారి యొక్క ప్రతిభాతో పాటు అందరిని ఆకట్టుకున్నారు.కలెక్టర్ గా రాకేష్ ,డిఇఓ గా భావన శ్రీ ,ఎంఇఓ గా శిరీష,ప్రిన్సిపాల్ గా మానస తమ తమ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో తమ యొక్క లక్ష్యాలను సాదించే విధంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అదే విధంగా తల్లిదండ్రులకు వారి యొక్క కలలను సహకారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ విద్యార్థి ఉపాధ్యాయులుగా మహేష్ ,శ్రావణ్ లకు బహుమతులు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.సుజాత ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





## అమృత్ భారత్ పథకంతో
## సుందరనీయంగా మారనున్న మిర్యాలగూడ రైల్వే స్టేషన్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకం ద్వారా 9 కోట్ల 50 లక్షల రూపాయలతో స్టేషన్ పునరుద్ధరణ పనులను ప్రధాన మంత్రి మోడీ వర్చువల్ శంకుస్థాపన కార్య్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ గత 20 సంవత్సరాల నుంచి ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందన్నారు. ప్రతిరోజూ దాదాపు 3 వేల మంది ప్రయాణికులు మిర్యాలగూడ నుంచి రైలు ప్రయాణం చేస్తూ ఉంటారన్నారు. రాత్రి వేళలో వచ్చే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉందని డబుల్ రోడ్డు వేసి లైటింగ్ ఏర్పాటు చేస్తే వారికి ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి 30 శాతం డిస్కౌంట్ ఇస్తామని, అది కూడా ఇంకా అమలు కాలేదన్నారు. అమృత్ భారత్ పథకం ద్వారానైనా మిర్యాలగూడ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారని రైల్వే అధికారులను కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాతినేని శ్రీనివాస్, రైల్వే అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా భీమన్న రథోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 26రాయికల్ పట్టణంలో గత 150 సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్న చారిత్రక భీమన్న రథోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి రథం ముందుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వహకుల పూజారులు, అనంతరం రథోత్సవాన్ని జరిపించారు. దావతోల్లు మేక పిల్లల్ని గావు పట్టగా, భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ దావ వసంత, బిజెపి నాయకురాలు భోగ శ్రావణి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పోరండ్ల గ్రామం నుండి కోడలుగా వచ్చిన భీమక్క అనే మహిళ భీమేశ్వరుని ప్రతిష్టించగా, జాతర చిన్నగా ప్రారంభమై ఇప్పుడు జిల్లా లోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచింది. దాదాపు 5 లక్షల పైగా భక్తులు జాతరకు వచ్చినట్లు ఒక అంచనా ఉంది. చిన్న పిల్లల కేరింతల మధ్య బొమ్మల తినుబండారాల దుకాణాలు, జాయింట్ వీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో సురక్షిత త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దేవుని నర్సయ్య, రాజం, లింగయ్య,చిన్నరాజం, రాజన్న, రెడ్డి,రాజేందర్, కునారపు భుమేష్, శేఖర్ రాజు,లక్ష్మన్,హరీష్, పాల్గొన్నారు.





## వేసవిలో తాగునీటికి ఇబ్బందులు
## లేకుండా చూడాలి లిఎంపిపి సరళ హనుమంతరెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:-( వార్త మిర్రర్)ఎండా కాలంలో తాగునీటి ఎద్దడీ రాకుండా అధికారులు దృష్టి పెట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ హాలులో నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో తాగు నీటి సమస్య సమావేశం నిర్వహించి సమీక్షించారు ఎంపీడీఓ యం.శేషగిరి శర్మ, ఆర్డబ్లుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సంపత్ కుమార్ వేసవి కాలం సంబవించినదున నీటికొరత ఏర్పడకుండా, ఒకవేళ నీటి సమస్య ఏదైనా తమ దృష్టికి వచ్చినట్లాయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, వాటర్ గ్రిడ్ ఆధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ
## పరిధిలో పన్నులు సకాలంలో చెల్లించాలి

### ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ల

### బకాయిల వసూలు చెల్లించని వారిపై చర్యలు

### దేవరకొండ మునిసిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ పురపాలక సంఘం మునిసిపల్ కమీషనర్ భాస్కర్ రెడ్డి వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ కు పన్నులు వసూలు పై సోమవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో 2023-24 ఆర్థిక సంవతరానికి సంబందించిన ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ల బకాయిల వసూలు చేయాలని వార్డ్ ఆఫీసర్లకు రోజు వారి బకాయి వసూల్ టార్గెట్ విధించి 100% టాక్స్ వసూలు చేయాలని వారికి సూచనలు చేసారు.టార్గెట్ ప్రకారం వసూలు చేయని సిబ్బంది పై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అదేవిధంగా పట్టణ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ఇండ్లు శిదిలావస్థ లో ఉన్నవి అని సిబ్బంది మున్సిప కమీషనర్ దృష్టికి తీసుకురావాలని ఆ ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేసి వారి ఇండ్లను కార్యాలయ రికార్డ్లోని లను తొలగించుటకు చర్యలు తీసుకోబడునని ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా ఈ పన్నులు వసూలు విషయంలో గౌ. కౌన్సిల్ సభ్యుల సహకారం తీసుకో వలసినదిగా సిబ్బందినీ ఆదేశించారు. దేవరకొండ పట్టణ ప్రజలు కూడా త్వరగా తమ తమ బకాయిలను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశం లో మేనేజర్ ప్రశాంతి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సినీ నటులు శివాజీ రాజా జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 ..సినీ నటులు, మా (మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) మాజీ అధ్యక్షులు, ఎఫ్ఎన్ సి సి మాజీ ఉపాధ్యక్షులు శివాజీరాజా పుట్టినరోజు సందర్భంగా జూబ్లీహిల్స్ లోని తన నివాసం లో గండికోట విజయ్ కుమార్ అధ్వర్యంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నటులు విజయ్ రాజా ప్రజాడైరీ అధినేత సురేష్ , ఓర్సుశేఖర్,బి.శివ,నాని, వినోద్,పవన్,గిరి, ప్రసాద్,గోవింద్ లు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలి
# రైతు సంఘం నాయకులు బండ శ్రీశైలం



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 26, ( వార్త మిర్రర్)

తిరిగి ప్రజా ఉద్యమంలో పనిచేయాలని మండలంలోని కురుమ కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సిపిఐ(ఎం) నాయకులు కొమ్ము మల్లేశం ను రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కోరారు.10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి ఇటీవల ఇంటికి వచ్చిన కొమ్ము మల్లేశం ను సోమవారం ఆయన కురుమ కొత్తగూడెం గ్రామంలోని మల్లేశం ఇంటి వద్ద ఎర్ర టీ షర్టు అందజేసి పలకరించారు.తిరిగి సిపిఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాల్లో చేరి ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలని సూచించారు.ప్రజా ఉద్యమాల్లో తను చేసిన సేవలను ఇప్పటికీ గుర్తుంచుకున్నందుకు పార్టీకి, బండ శ్రీశైలానికి కొమ్మ మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.కొమ్ము మల్లేశం గతంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా ప్రజా నాట్య మండలి కళాకారునిగా మండలంలో పనిచేశారు. అతని భార్య కొమ్ము నిర్మల 2013 కంకణాల కూడా ఎంపీటీసీగా ఎంపికయ్యారు.భార్య హత్య కేసులో 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు.శిక్ష కాలంలోనూ జైలు శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ లో క్యాషియర్ గా శిక్షకాలం పూర్తి కావడంతో ఇటీవలే ఇంటికి వచ్చారు.




# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:-( వార్త మిర్రర్) ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇంచార్జి పరంగి రాము, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జి పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కు ఉమ్మడి నల్లగొండ జిల్లాల నియోజకవర్గాల సమీక్షల భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతం చేసేందుకు ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలపై, అభివృద్ధిపైన చర్చించారని తద్వారా మేనిఫెస్టో తయారుచేసి రానున్న ఎంపీ ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పిల్లి తెలిపారు.సమావేశంలో టియుసిసి జిల్లా కన్వీనర్ ఎండి జలీల్, ఏఐఏఎంఎస్ జిల్లా నాయకులు పద్మ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు గంట సుధాకర్, సైదులు, ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్ కుమార్, దొనకొండ వెంకన్న, గణేష్, నగేష్ పాల్గొన్నారు.



# ఖప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనాదినోత్సవం
## "పాఠశాల విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులుగా నటించిన వేలా"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం )మండలం ఖప్రాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్క రోజు నటించి విద్యార్థులకు బోదనచేయడం జరిగింది. ఈ స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడిగా డి మధనాచారి,విద్యాశాఖ మంత్రిగా ఆర్ వైష్ణవి, కలెక్టర్ గా పి దీవ్యశ్రీ, ఎమ్మెల్యేగా పి దుర్గాభవాని, జిల్లా విద్యాశాఖాధికారిగా కె వైష్ణవి, వీరు ఒక్కరోజు అధికారులుగా,ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా తమతమ పాత్రలు పోషించి నటించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులు స్వపరిపాలనాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సహేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఎ రాంబాబు, కె శ్రీధర్, ఎ శ్రీహరి, బి యాదయ్య, ఎం జయశ్రీ, ఎండీ గౌస్ పాషా లు పాల్గొన్నారు.




# కళాతపస్వి విశ్వనాథ్ అవార్డు అందుకున్న తుక్కాపురం గ్రామ వాసి గడ్డం స్వామి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామి సోమవారం రోజున సినీ దిగ్గజం కళాతపస్వి పద్మశ్రీ డాక్టర్ కె విశ్వనాథ్ 94 వ పుట్టినరోజు సందర్భంగా "కె విశ్వనాథ్ అవార్డు" మరియు సినీ తారలకు కూచిపూడి నృత్యం నిర్మించిన శ్రీ చరణ్ నవీన్ ఓడిస్ డాన్సర్,యాక్టర్స్ ఇండియన్ క్లాసికల్ డాన్సర్ చేతుల మీదుగా త్యాగరాయ గాన సభ హైదరాబాదులో "సువర్ణనంది అవార్డు" అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జి రాధారాణి,కూచిపూడి నాట్య గురువు డాక్టర్ ఎస్పీ భారతి, కళారత్న మినిస్టర్ కల్చరల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ డాక్టర్ వంశీ రామరాజు, కళాబ్రహ్మ శిరోమణి, వంశీ ఇంటర్నేషనల్ ఏ పావని వినయ్ కుమార్, గాంధీనగర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ వి మురళీధర్, ఫిలిం ప్రొడ్యూసర్ డాక్టర్ సిహెచ్ బద్రీనాథ్,ఫిలిం ప్రొడ్యూసర్ వీరు తదితరు పాల్గొన్నారు.

# వరంగల్ లో జరిగే ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28న వరంగల్, ఎల్బీ కళాశాల జయసేన ఆడిటోరియంలో వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా నినాదంతో ఏ ఐ వై ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా "దేశ పాలకుల విధానాలు - నేటి యువత కర్తవ్యం" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని కరపత్రం,గోడపత్రిక ఆవిష్కరణ ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ 8 దశాబ్దాల స్వాతంత్ర్యంలో కేంద్ర ప్రభుత్వం యువత శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేశాయన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందని నేషనల్ సర్వే ఆర్గనైజేషన్ల లెక్కలు చెబుతున్నాయని, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల ఫలితంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదన్నారు. డిగ్రీలు, పి.జి.లు, పిహెచ్.డి.లు, బి.టెక్, ఎం.టెక్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., లా కోర్సులు చదివినవారు కూడా చివరకు రైల్వే గ్యాంగ్మెన్ ఉద్యోగాలకు,పోలీస్ కానిస్టేబుల్, హెరీమ్ గార్డ్ ఉద్యోగాలకు లక్షల్లో పోటీపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగాలులేక, ఉపాధి అవకాశాలులేక వలసలు పోయే వారు కొందరైతే, మరికొంతమంది నిరాశ, నిస్పృహలతో డ్రగ్స్, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు మందులకు బానిసలవుతున్నారన్నారు. దేశానికి గొప్ప సంపదగా నిలవాల్సిన యువశక్తిని ప్రభుత్వాలు నేరస్థులుగా, ఉగ్రవాదులుగా, విచ్ఛిన్నకారులుగా మారుస్తున్నారని, తద్వారా రాజకీయాలపట్ల విముఖత కలిగేటట్లు యువతను తయారుచేస్తూ సంఘవిద్రోహ శక్తులు, అవినీతిపరులు, దోపిడీదారులు రాజకీయాల్లోకి ప్రవేశించి దేశాన్ని, ప్రజలను దోచుకుతింటున్నారని ధ్వజమెత్తారు. మతోన్మాద రాజకీయాలు, కార్పొరేట్ రాజకీయ కబంధ హస్తాల్లో చిక్కుకున్న దేశ భవిష్యత్తును నవయవ్వనంతో తొణికిసలాడే యువత సరికొత్త భారతాన్ని నిర్మించడానికి ముందుకు రావాలని ఏ ఐ వై ఎఫ్ ఈ సదస్సు ద్వారా పిలుపునివ్వబోతున్నదని వారు స్పష్టంచేశారు. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు నరేంద్ర



మోదీ ప్రభుత్వ కాషాయీకరణను జతచేసి వీటిని వేగంగా అమలుచేయుటకు కేంద్ర ప్రభుత్వం "జాతీయ విద్యా విధానం - 2020" ప్రవేశపెట్టి అమలుచేస్తున్నదని, విద్యార్థుల మెదళ్ళను మొద్దుబార్చి, విద్వేషపు మత్తులో ముంచుటకు అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి చొప్పించి మతోన్మాదాన్ని రెచ్చ గొడుతున్నదని,అందుకే పాఠ్యపుస్తకాలలో శాస్త్రీయ ప్రజాస్వామ్య అంశాలను తొలగిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజకీయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, రాజకీయ పార్టీల పై చేస్తున్న కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలని, విభజించు పాలించు అనే నినాదంతో పబ్బం గడపాలనే మోడీ దుష్ట నీచ రాజకీయాలకు, మత రాజకీయాలకు వ్యతిరేకంగా భారతదేశ యువత ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, సలగంజి వీరస్వామి, కూరెళ్ళ మచ్చ గిరి, మరుపాక అంజయ్య మారుపాక మల్లేష్, సోమనబోయిన నరసింహ, బుర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాగినేనిపల్లి దుర్గమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ సర్పంచ్ కొండోజి ఆంజనేయులు , రాజేశ్వర్ , పోచం రెడ్డి , రెడ్యానాయక్ , రామకృష్ణ , వెంకటేష్ , కట్ట సాయి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏలబోయిన జంగయ్య గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన ఏలబోయిన జంగయ్య గృహ ప్రవేశానికి హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.



# తిమ్మాపురం నర్సరీని సందర్శించిన ఎపిడీ శ్యామల

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలోని నర్సరీని ఉపాధి హామీ పథకం ఎపిడీ శ్యామల సందర్శించారు.నర్సరీ బెడ్లలోని మొక్కలను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వీరివెంటా ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, వనసేవకురాలు తోల్పునూరి నర్సమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందిని ఉపాధి హామీ పనుల ప్యారామిటర్స్ పైన రివ్యూ చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు దంతూరి శ్రీశైలం, జమాండ్ల యాదిరెడ్డి, డి నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల, కళాశాల వారు అధిక ఫీజులు వసూలు చేసి నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారు చర్యలు తీసుకోవాలి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యంపై, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు నాసిరకపు భోజనం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆలిండియా మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఫారుక్ కోరారు. విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని సోమవారం వినతి పత్రాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు సమర్పించామన్నారు. విద్య అందరి హక్కు అలాంటి విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు మరియు క్రీడోత్సవాలకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మరియు క్రీడోత్సవాలకు.. బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కోరే బిక్షపతి 36,116/- రూ,,లుబీ కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ (ఎస్ ఎస్ డిజిటల్ ఫ్లెక్స్) కోల సత్తయ్య 5116/-రూ,, లుబీ దారం అంజనేయులు గుప్తా(కొరటికల్) 5116/- రూ,,లుబీ మాతాజీ పెయింట్స్ ప్రో,, మోహన్ లాల్ 5116/- రూ,,లుబీ విరాళంగా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, యూత్ సభ్యులు తవిటి వెంకన్న,రాగటి రమేష్,పంజాల మధు, మొగిలిపాక శ్యామ్,గుత్తి మల్లేష్, మల్గ క్రాంతి, తొండల అనిల్, పంజాల రాజు,వనం పరమేష్, పంజాల వివేక్,లోడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దారులు ఈ-కేవైసీ చేయించుకోనియేడలా ఏలా

**"ఈ కేవైసీ గడువు ముగింపు రెండు రోజులే...."**

**"ఐరిష్, ఫింగర్ ప్రింట్ రాని వారికి ప్రత్యామ్నాయం లేదా?"**

**"ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలంటున్న ఈ కేవైసీ చేయలేని రేషన్ కార్డు దారులు"**

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ప్రభుత్వం రేషన్ కార్డు దారులు ఈ కేవైసీ చేయించుకోవాలని జనవరి నెల 31 వరకు అని మరలా ఫిబ్రవరి నెల 29 వరకు చివరి అవకాశం అని అన్నారు. రెండు రోజుల్లో గడువు ముగుస్తుందని ఐరిష్, ఫింగర్ ప్రింట్ రాని వారి రేషన్ కార్డులను తొలగించినచో మాకు పరిస్థితి ఏమిటి అని అంటున్న ఐరిష్, ఫింగర్ ప్రింట్ రాని రేషన్ కార్డు దారులు. ప్రభుత్వం పునరాలోచించాలి అని కోరుతున్న ఈ కేవైసీ చేయలేని రేషన్ కార్డు దారులు. వృద్ధులు వారి శరీరం సహకరించక ఈ-కేవైసీ చేయలేకపోయాము అని వారి కుటుంబ సభ్యులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు.



# బెస్ట్ ఎక్సెల్లెన్సీ అవార్డు గ్రహీత జర్నలిస్టు యంబ నర్సింలుకు టి జె యు సన్మానం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

యాదాద్రి భువనగిరి జిల్లాలో సాక్షి తెలుగు దినపత్రిక లో జిల్లా స్టాపర్ గా పనిచేస్తున్న యంబ నరసింహులుకు 2024 సంవత్సరానికి సాక్షి యాజమాన్యం ప్రింట్ మీడియా విభాగంలో సాక్షి ఎక్సెల్లెన్సి అవార్డు పొందారు. ఈ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు విద్యుత్ నియంత్రణ ఆదా పద్దతి పాటించాలి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున పత్రిక మిత్రులతో మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉండి గృహ విద్యుత్ వినియోగదారులైన లబ్దిదారులు విద్యుత్ నియంత్రణ ఆదా పద్ధతిలో పాటించాలని అప్పుడే ప్రభుత్వము అందజేసే పథకాలకు ఫల వంతము అవుతాయని అన్నారు. మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ.. మార్కెట్లో లభ్యమవుతున్న విద్యుత్ వినియోగము తక్కువగా ఉండే ఫ్యాన్లు బల్బులు ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించాలన్నారు. ఆదా పద్ధతిలో పాటిస్తే విద్యుత్ వినియోగం తగ్గించాలన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా - తంగేళ్ళ సత్తయ్య ఎన్నిక



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 26( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ళ సత్తయ్య ను ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా తంగళ్ళ సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం వుండి నాకు పదవి బాధ్యత ఇచ్చినందుకు నా వంతుగా బిజెపి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని రాష్ట్రంలో దేశంలో బిజెపి చేపడుతున్న పథకాలను గ్రామ గ్రామానికి వివరిస్తానని అన్నారు .మరోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి,సురపల్లి శివాజీ,బచనగొని దేవేందర్, నారాయణపుర్ మండల నాయకులకు ధన్యవాదములు.



## రాచకొండ ఉర్సు ఉత్సవల పోస్టర్ ను విడుదల చేసిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 26( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల రాచకొండ లో గల హాజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆధ్యాత్మిక తను సంచరించుకుందని, చరిత్రత్మకు నిలయంగా ఉందని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరణ చేశారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలకు తలపిస్తాయని అన్నారు. హిందూ ముస్లిం లు సోదరా భావంతో మత సామరస్యానికి అతీతంగా ఉంటారని అన్నారు. దర్గా మూతవాలి మహమ్మాద్ సులేమాన్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 6వ తేదీ నుండి 10 తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని , సూదురా ప్రాంతాలనుండి ఊర్సుకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, వైద్య క్యాంప్, పోలీస్ క్యాంప్, పారిశుధ్య సమస్యలు తలేతకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. మార్చి 6న నారాయణపుర్ మండలకేంద్రం నుండి గంధం ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కిడి బాలరెడ్డి, బాలు నాయకు, మాజీ సర్పంచ్ కొనరెడ్డి నర్సింహా,, ఎండీ నహిమ షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,వార్డ్ సభ్యులు అడ్డు ముస్తఫా ఖాన్, సురకంటి జనార్దన్ రెడ్డి, వృద్ధుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, అబ్బు, రాచకొండ రవి నాయక్, జనగామ అంజయ్య, చిలివేరు గాలయ్య,జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, బిక్షం, లాలు నాయక్, మహబూబయ మసీదు చైర్మెన్ ఎండీ యూసుఫ్, భూపని సంజీవ ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యంపై అలసత్వం వద్దు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్

మందమర్రి ఫిబ్రవరి 26: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజలందరూ ఆరోగ్యంపై అశ్రద్ధ వహించద్దని, ఎలాంటి జ్వర లక్షణాలు ఉన్నా ప్రభుత్వ వైద్య సిబ్బందిని కలిసి, వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స పొందాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. పట్టణంలోని మారుతి నగర్ లో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మధుమేహం, రక్తపోటు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మారుతి నగర్ లో ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్,ఏఎన్ఎం లు పద్మావతి, రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా వర్కర్లు దేవిక, సునీత లు పాల్గొన్నారు.




## ఢిల్లీ లో రైతు శుభకరణ్ సింగ్ మరణం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన హత్యే

### ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 26:ఆలేరు పట్టణంలో సోమవారం రోజున రంగనాయక వీధి, పోచమ్మ గుడి కాలనీలలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతు శుభకరం సింగ్ పోలీసు కాల్పుల్లో చనిపోవడం, ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన హత్య అని అన్నారు. దేశంలోని కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2022లో ఉవ్వెత్తున ఎగిసిన రైతు ఉద్యమానికి తలవగ్గిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యమాన్ని నిలుపుదల చేయడం కోసం నల్ల చట్టాలను నిలుపుదల చేసినట్లుగా అబద్ధపు హామీలను ఇచ్చిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ముందు తమ హక్కులను సాధించుకోవడం కోసం తిరిగి ఉద్యమం ప్రారంభించారని, దాన్ని జీర్ణించుకోలేని నరేంద్ర మోడీ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని రైతులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. భవిష్యత్తులో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ అనుకూల రైతాంగ, కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు ఇచ్చారు.పట్టణంలోని పలు రైతు కుటుంబాలను ఇంటింటికి సిపిఎం సందర్భంగా కలిసి మాట్లాడగా, ఢిల్లీలో రైతుల చావులు ఎంతో కలిసి వేసినట్లుగా తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, వడ్డేమాన్ బాలరాజు, కాసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## చదువు, భవిష్యత్ పట్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 26 లక్ష్యం చేరుకోవాలంటే సాధన ముఖ్యమని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. నారాయణ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని జయశ్రీ ఫంక్షన్ హాలులో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతులను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ చదువు, భవిష్యత్ పట్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రేరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే సరైన ఆలోచనతో సాధన ముఖ్యమని, ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇంధనంగా ఉపకరించాయని అన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దని, అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలని అన్నారు.ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి.లక్ష్మణ్ జీవితంలో విజయం సాధించాలంటే, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలంటే తీసుకునే నిర్ణయాలు, సాధనల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగించారు.కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారిరమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించండి

### ఎస్సిఈయు(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు



మందమర్రి ఫిబ్రవరి 26: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం సింగరేణిలో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చి వారితోనైనా సమావేశాలు నిర్వహించాలని లేదా అప్పటి వరకు అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు.ఈ మేరకు డిమాండ్ చేస్తూ సోమవారం సింగరేణి సిఎండి కి, సింగరేణి డైరెక్టర్లకు,సెంట్రల్ లేబర్ కమీషనర్(సిఎల్సి) కు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమీషనర్(డివై సిఎల్సి)లకు సోమవారం లేఖను పంపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగినప్పటికీ ఇప్పటివరకు యాజమాన్యం గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు అధికారికంగా గుర్తింపు పత్రం ఇవ్వనందున కార్మికుల పలు అపరిష్కృత సమస్యలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. డిప్యూటీ సిఎల్సి వద్ద చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని యూనియన్లతో యాజమాన్యం కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై వెంటనే సేఫ్టీ, మైన్స్ కమిటీ సమావేశాలతో పాటు స్ట్రక్చరల్ కమిటీ సమావేశాలు అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## నేతకానీ ల కుల ధృవీకరణ పత్రాన్ని సవరించండి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

### నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు

మందమర్రి ఫిబ్రవరి 26: వార్త మిర్రర్ ప్రతినిధి నేతకాని కులుస్తులకు కుల ధ్రువీకరణ పత్రం జారీచేసేటప్పుడు అన్ లైన్ లో నేతకాని కి బదులుగా నెట్ కాని గా వస్తుందని, దీనిని సవరించాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 20 లక్షల పై చీలుకు నేతకాని కులస్తులు ఉన్నారని, వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకుంటే అన్ లైన్ లో నేతకానీ బదులుగా నెట్ కానీ వస్తుందన్నారు. దీంతో పిల్లల పాఠశాల, కళాశాలలో కుల ధృవీకరణ పత్రంలో నెట్ కానిగా,టిసి లలో మాత్రం నేతకానీ గా రాస్తున్నారని, రెండిటికి తేడా ఉండటం వలన విద్యార్థుల భవిష్యత్తు ఆగామ్య గోచరంగా ఉందని వివరించారు. చదువుకునే విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనుకునే వారికి దీంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు ఆన్లైన్లో హెచ్ఏ పదాలు రావడంలేదని సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు సవరించి, నేతకానీ గానే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల శ్రీనివాస్, కామెర దుర్గారాజ్ లు పాల్గొన్నారు.



## సంత్ సేవ లాల్ ఆలయ నిర్మాణానికి కృషి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోనీ అందరూ నాయకులు, ప్రజల భాగస్వామ్యంతో అందరూ కోరుకునే ప్రదేశంలో సంత్ సేవలాల్ దేవాలయ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో మాట్లాడుతూ బంజారా సంఘం నాయకులు,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి కమిటీగా ఎర్పడి దేవాలయ నిర్మాణానికి పూనుకుంటే తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. నిర్మాణ స్థలం లింగబాచ్చ్య గుడిన లేదా మరో చోట నిర్మిస్తారా అనే విషయాన్ని బంజారా నాయకుల తేల్చి చెప్పాలని వచ్చే ఏడాది అట్టి దేవాలయంలో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించి అక్కడే జయంతి ఉత్సవాలు జరుపుకుందామన్నారు.



## మగ్దుమ్ షా వలి దర్గాను దర్శించుకున్న పీఏసీఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

చందంపేట ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ :::::

చందంపేట మండల కేంద్రంలో మగ్దుమ్ షా వలి ఊర్స్ దర్గా షరీఫ్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నాడు చందంపేట మండల కేంద్రంలో మగ్దుమ్ షా వలి ఉరుసు దర్గా ను పీసీసీ మెంబర్, చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం పూలు సదర్ సమర్పించి దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. వారితోపాటు చందంపేట జెడ్పిటిసి సభ్యులు బుజ్జి లచ్చిరాం నాయక్, కోఆప్షన్ సభ్యులు ఎండీ సాధిక్, ఎండి కరీం, ఎడ్ల రాములు, నజీర్, తిరుపతి రెడ్డి, షద్దు, మగ్దుం బాబా, జమాల్, భాను,గిరి,కళ్యాణ్ దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## బెస్ట్ ఎక్స్లెన్సీ అవార్డు గ్రహీత జర్నలిస్టు యంబ నర్సింలుకు టి జె యు సన్మానం

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 :

యాదాద్రి భువనగిరి జిల్లాలో సాక్షి తెలుగు దినపత్రిక లో జిల్లా స్టాపర్ గా పనిచేస్తున్న యంబ నరసింహులుకు 2024 సంవత్సరానికి సాక్షి యాజమాన్యం ప్రింట్ మీడియా విభాగంలో సాక్షి ఎక్స్లెన్సి అవార్డు పొందారు. ఈ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ప్రజా సమస్యలను తెలుసుకున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26...జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, కమిషనర్ కు విన్నవిస్తూ అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమస్యల పై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, ఎస్టేట్ డైరెక్టర్ మహమ్మద్ బాషా, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకర ణలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్

చింతపల్లి,వార్తమిర్రర్ ఫిబ్రవరి 26

చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాసరి వెంకటయ్య సుగుణ కుమార్తె నవ్య , కుమారుడు శివ నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని చిరంజీవులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో నెల్వలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,తీదేడు పి.ఏ.సి.యస్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్,రమావత్ మాంత్య నాయక్, ఆంగోతు రవి,దస్రు నాయక్,కడారి మల్లయ్య,నక్క లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే ఎం పిలుపు మేరకు కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో

## ఆలేరు లో డబ్ల్యూ టీ ఓ దిష్టి బొమ్మ దగ్ధం

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 26: ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ టీ ఓ) ఆంక్షల మేరకే కేంద్రంలో మోడీ బీ జే పీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని, అందులో భాగమే ఢిల్లీలో రైతులు పెద్ద ఎత్తున గతంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానమైనది, రైతులకు కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే కనీసం పట్టించుకోకుండా, రైతులపై రబ్బరు బుల్లెట్ లతో కాల్పులు జరిపి హత్యలు చేస్తుందని, శుభకరన్ సింగ్ అనే నవ యువ రైతు ను దారుణంగా హత్యచేసిందని, ప్రపంచ వాణిజ్య సంస్థ కనుసన్నల్లో, దాని షరతులకు తలొగ్గే మోడీ ప్రభుత్వం దేశ వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్ప పూనుకున్నదని, మోడీ రైతు వ్యతిరేక విధానాలను, డబ్ల్యూ టీ ఓ ఆంక్షలు, శరతు లను వ్యతిరేకిస్తున్నామని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, తెలంగాణ రైతు.కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు అన్నారు.అందుకు నిరసనగా నే ఆలేరు లో డబ్ల్యూ టీ ఓ దిష్టి బొమ్మ ను ఏ ఐ కే ఎం ఎస్,ఐ ఎఫ్ టి యు, తెలంగాణ రైతు. కూలీ సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది .ఈ సందర్భంగా జనార్ధన్, ఉప్పలయ్య లు మాట్లాడుతూ, రైతులకు మోడీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన పంటలకు కనీస మద్దతు ధరను చట్టం చేస్తామని చెప్పి అమలు చేయకుండా, మల్టీ నేషన్ కంపెనీలకు, బడా కార్పోరేట్ సంస్థలకు భారీగా బ్యాంక్ లలో తీసుకున్న అప్పులను రద్దు చేస్తూ, అనేక రాయితీలు ఇస్తూ, దేశ సంపదను దోచుకుపోవడానికి కార్పోరేట్ శక్తులకు ఎంతో విదేయతతో, పట్టుదలతో పనిచేస్తున్నాడని విమర్శించారు. దేశానికి తిండి పెడుతున్న అన్నదాతలను విదేశీయులు గా పరిగణిస్తూ, కనీస ప్రజాస్వామిక హక్కులను



కాలరాసే దుర్మార్గపు చర్యలకు పాల్పడడం, రైతులు రోడ్ల మీదకు వచ్చి నిరసన లు తెలిపే కనీస స్వేచ్ఛ ను కూడా లేకుండా చేస్తూ, రోడ్ పై ఇనుప మేకులు, ముళ్ళకంచెలు, బాష్ప వాయువు, టియర్ గ్యాస్, వాటర్ కేనాన్ లతో అప్రజాస్వామిక చర్యలకు పూనుకోవడం మోడీ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబు, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు గడ్డం మంకయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఊరడి రామ చంద్రు, కుర్రి మార్కండయ్య, ఇక్కిరి కుమార్, అరుణోదయ నాయకుడు నమిలే అంజి బాబు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, శికిలం వెంకటేష్, ఓరుగంటి మైసయ్య, కుండే బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## దుర్వాసన వెదజల్లుతున్న ఫార్మా కంపెనీలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 26 చౌటుప్పల్ మున్సిపల్ తాళ్ల సింగారం పరిధిలో ఉన్న బొటానిక్ కంపెనీ రాత్రిపూట విపరీతమైన దుర్వాసనతో కూడిన గాలిని వదలడం జరుగుతుంది.అటు తాళ్ల సింగారం, ఇటు లింగారెడ్డిగూడెం లో ఉన్న ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది. ఈ గాలి పీల్చడం హార్ట్ ప్రాబ్లం ఉన్నోళ్లు,చిన్న పిల్లలకు ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బోదుల లింగస్వామి మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగాలు ఈయడంలో బొటానిక్ కంపెనీ వారు విఫలమయ్యారు. ఇంతకుముందు కంపెనీ నుండి వచ్చిన వ్యర్థ పదార్థాలు విచ్చలవిడిగా రోడ్ల పైన పోయడం జరిగింది. గుట్టు చప్పుడు కాకుండా జెసిపి సహాయంతో వ్యర్థ పదార్థాలపై మట్టి వేయడం జరిగింది. రాత్రి వేళల్లో ఆరుబయట 10 నిమిషాలు బయట నిలబడలేక పోతున్నాము. ఈ కంపెనీ నుండి వచ్చే దుర్వాసన చాలా ప్రమాదంగా ఉందని అన్నారు. మందోళ్ల గూడెం స్టేజి నుండి కంపెనీ గేటు వరకు రోడ్డు ఇరువైపులా కోనో కార్పస్ చెట్లు పెట్టడం జరిగింది. ఈ చెట్ల వలన పర్యావరణానికి మానవాళికి అనేక విధాలుగా నష్టం కలుగుతుందని వీటి వలన శ్వాస కోశ సంబంధించిన వ్యాధులు ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చేఅవకాశం ఉందని అనేక దేశాల్లో శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో తెలపడం జరిగింది. అనేక దేశాల్లో ఈ చెట్లనుతొలగించారు.మన రాష్ట్రంలో ఈ చెట్లు తొలగించమని గత ప్రభుత్వం చెప్పిన మాటలను వినకుండా కంపెనీ లోపల బయట కూడా పెట్టడం జరిగింది. వెంటనే ఈ చెట్లు తొలగించాలి.ఈ చెట్లపై పిట్టలు గాని వివిధ పక్షులు నిలబడై ఈ చెట్ల వల్ల చాలా ప్రమాదం ఉందని. నిపుణులు చెప్తున్నారు. ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బొటానిక్ కంపెనీకి పై త్వరలోనే మండల డివిజన్ అధికారి ఆర్డీవోకు కలిసి ఈ కంపెనీ సమస్యలపై వినతిపత్రం అందించడం జరుగుతుందని అన్నారు.




## విద్యతోనే మెరుగైన సమాజం నిలుస్తుంది

### ఏసీపీ కే పి వీ. రాజు

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 26ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రాజమహేంద్రవరం ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి కె పి వీ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే మంచి సమాజం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి మంచి లక్ష్యాన్ని సాధించి ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని అన్నారు. విష సంస్కృతిని పారదోలడంతో మంచి సమాజాన్ని నిర్మించగలుగుతామని ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంతోమంది కోట్ల రూపాయలు సంపాదించినా సేవ చేయాలని ఆలోచన తక్కువగా ఉంటారని అన్నారు. తన దగ్గర లేకున్నా ఇతరుల సహకారంతో జ్ఞానాన్ని పెంపొందించాలని ఒక ఆశతో కాకుండా ఆశయం కోసం ఇలాంటి వాళ్లు ముందుకు రావడం అభినందనీయమని భవిష్యత్తులో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మరెన్నో సేవ కార్యక్రమాలు చేయాలన్నారు .సందర్భంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ ఫౌండేషన్ 2021 స్థాపించి 500 నుండి 3000 మంది విద్యార్థులకు అందించడానికి గత మూడు సంవత్సరాల నుండి ప్రయత్నాలు చేస్తూ విద్యార్థుల వద్దకు చేరుకోవడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరం ఐదు జిల్లాలలో 3000 మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదర్శ పాఠశాలలతో పాటు బీసీ మైనార్టీ గురుకులాల్లో కూడా విద్యార్థులకు మెటీరియల్ అందించడం జరుగుతుందన్నారు. ఈ మెటీరియల్ ముద్రించడానికి సహకరించిన ఉపాధ్యాయులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో అందరి సహకారం ఉంటే మరిన్ని పాఠశాలలకు విద్యాభివృద్ధి కోసం చేయూతనివ్వడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం తో పాటు వింజపురం మైనార్టీ గురుకుల గుర్రం గూడా మైనార్టీ విద్యార్థులకు సుమారు 300 మందికి ఈ మెటీరియల్ అందించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ సార్, సిరాజ్ షహనాజ్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## అంగన్వాడి సెంటర్లో స్వపరి పాలన దినోత్సవ వేడుకలు

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 26 చింతపల్లి సెక్టార్ లోని చింతపల్లి మండల కేంద్రంలో గల 5 వ అంగన్వాడి సెంటర్ లో సోమవారం చిన్నారులచే స్థానిక స్వపరి పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. వివిధ వేషాధారణలతో వివిధ రకాల పాత్రలు పోషించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడీ టీచర్ పద్మా వతీ, ఆయా హసీనా, చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలు హాజరయ్యారు



## చేవెళ్లలో సీఎం సభ స్థలిని పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి

చేవెళ్ల: ఫిబ్రవరి 26: (వార్త మిర్రర్ న్యూస్):

చేవెళ్ల మండల కేంద్రంలో మంగళవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభ ప్రాంగణంలో ఏర్పాట్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. సోమవారం ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో స్థానిక నాయకులతో కలిసి ఆయన సమీక్షించారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు సీఎం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ ప్రారంభించనున్నారని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల సొసైటీ డైరెక్టర్ కాడిగళ్ల రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.



## సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తున్న ఎంపీఓ వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 26,(వార్త మిర్రర్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల ఎంపీఓ వెంకటేశ్వరరావు సమస్యల పరిష్కారంలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ ప్రజల అవసరాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అడుగుపెట్టిన ప్రతిచోట తక్షణమే సంబంధిత స్థానిక అధికారులకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా దగ్గరుండి ప్రజల సమస్యలను తీర్చుకుంటూ వారి అభిమానాన్ని చూరగొంటున్నారు.పినపాక మండల ఎంపీఓగా పదవి చేపట్టిన అనతి కాలం లోనే అనేక గ్రామాలను సందర్శించడమే కాకుండా నేరుగా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్న తీరును గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగిగా అవార్డును కూడా ఇవ్వటం జరిగింది. ఇదే క్రమంలో ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల ఎర్రగుంట గ్రామంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వలస ఆదివాసీలను అడిగి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ఆ గ్రామంలో ఆదివాసీలు ఆయనకు తాగునీరు, పాఠశాలలో గల సమస్యలను గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో ఉన్న రెండు బోర్వెల్ లు పూర్తిగా నీరు రావడంలేదని తెలపడంతో ఆ ప్రదేశాన్ని సందర్శించిన ఎంపీఓ ఫ్లషింగ్ చేస్తే నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఓపెన్ బోర్ ఉంటే దానిని పరిశీలించారు. రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం అక్కడ గ్రామంలో నిర్వహిస్తున్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. గ్రామంలో అంగన్వాడి పాఠశాల అందుబాటులో లేకపోవడంతో ఉప్పాడ గ్రామం వచ్చి పోవడం ఇబ్బందిగా ఉందని ఆయనకు గిరిజనులు తెలపడంతో సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. ప్రతిరోజు గ్రామంలో బ్లీచింగ్ పనులు సైతం చేయాలని సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలిసి కదులుదాం మరోసారి మోదీని గెలిపిద్దాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కొమరం భీమ్ క్లస్టర్, కోరుట్ల పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్ దగ్గరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన భహిరంగ సభలో ముఖ్య అతిథులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, బోగ శ్రావణి , పట్టణ అధ్యక్షులు భింగి వెంకటేశ్, నాయకులు రుద్ర శ్రీనివాస్, జక్కుల జగదీశ్వర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మడవెని నరేష్,అధికార ప్రతినిధులు పిసరి నర్సయ్య, తిరుమల వాసు కస్తూరి లక్ష్మి నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుల సుధవేని మహేష్, చిరుమళ్ళ ధనంజయ్, ఇందూరి సత్యం. పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, బిజే వై ఏం జఅధ్యక్షులు కళల సాయిచంద్, బిజెపి మరియు బీజేవైఎం మున్సిపల్ కౌన్సిలర్స్ కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సభను విజయవంతం చేసిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు.

## పది,ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ సకాలంలో ఇవ్వాలి- రేగళ్ళ హరీష్

### మండల సెక్రెటరీ(ఎస్ఎఫ్ఐ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 26 (వార్త మిర్రర్):జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ట్యూషన్ ఫీజులు చెల్లించలేదని, స్కాలర్ షిప్ రాలేదని, హాజరు లేదని అటెండెన్స్ ఫీజు వసూళ్లు చేసే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రేగళ్ళ హరీష్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కళాశాలలు, పాఠశాలల్లో పర్యవేక్షణ లేదని ఫీజులు నియంత్రించడంలో, విద్యార్థులను వేధిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని అన్నారు. విద్యార్థులను రకరకాల ఫీజుల పేరుతో వేధించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు, లేదంటే ఆయా విద్యాసంస్థల ఎదుట బైఠాయించి ఆందోళనలు చేపడతామని అన్నారు.



## క్రూజర్, కారు ఢీ ఒకరు మృతి పలువురికి తీవ్ర గాయాలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 26

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని ఆగపల్లి సమీపంలోని క్రషర్ మిషన్ వద్ద నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగిళ్ల,కొలుకులపల్లి నుండి క్రూజర్ బండిలో ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్నారు. ఆగపల్లి కి చేరుకోగానే షిఫ్ట్ కారు ఢీకోవటంతో మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన వంగూరి ఎర్రేష్ (42)మృతి పలువురికి గాయాలు కాగా ఇబ్రహీంపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలుస్తోంది.



## ఈ వ్యాపారంతో నెలకు రూ. లక్ష పక్కా.. ఎలా ప్లాన్ చేయాలంటే

చిన్న చిన్న మిషన్‌లతో ఇంటి వద్దే ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించి నెలకు రూ. లక్ష వరకు సంపాదించవచ్చు. ఇంతకి ఈ బిజినెస్‌ను ఎలా ప్రారంభించాలి.? ఎంత ఖర్చవుతుంది.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఈ వ్యాపారానికి ప్రధానంగా ఆయిల్ ఎక్స్ పెల్లర్ మెషిన్ అవసరం ఉంటుంది... దీబంఱఅవం ×ంమ్ము%: ఈ వ్యాపారంతో నెలకు రూ. లక్ష పక్కా. ఎలా ప్లాన్ చేయాలంటే..ప్రస్తుతం ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. కల్తీ పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన పదార్థాలను తీసుకోవడానికి ఆసక్తిచూపిస్తున్నారు. దీనిని వ్యాపార అస్త్రంగా మార్చుకుంటే మంచి లాభాలు పొందొచ్చు. ఇలాంటి వాటిలో ఒకటి గానుగ నూనె బిజినెస్ ఒకటి. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఈ బిజినెస్‌తో భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు.చిన్న చిన్న మిషన్‌లతో ఇంటి వద్దే ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించి నెలకు రూ. లక్ష వరకు సంపాదించవచ్చు. ఇంతకి ఈ బిజినెస్‌ను ఎలా ప్రారంభించాలి.? ఎంత ఖర్చవుతుంది.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఈ వ్యాపారానికి ప్రధానంగా ఆయిల్ ఎక్స్ పెల్లర్ మెషిన్ అవసరం ఉంటుంది.ఈ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు 10%శ%10 సైజ్ ఉన్న గది సరిపోతుంది. ఇక మిషన్ ధర విషయానికొస్తే కెపాసిటీ బట్టి రూ. 15 వేల నుంచి ప్రారంభమై లక్ష వరకు ఉంటుంది. ఈ బిజినెస్ ప్రారంభించాలంటే.. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా %టంయిఖఱ% లైసెన్స్ పొందడం తప్పనిసరి దీంతోపాటు రిజిస్ట్రేషన్ కూడా ఉండాలి. మీరు తయారు చేసిన నూనెను ప్యాకెట్స్ లేదా సీసాల్లో ప్యాక్ చేసిన నేరుగా విక్రయించుకోవచ్చు.ఈ మిషన్ సహాయంతో తయారు చేసిన నూనెను మార్కెట్‌లో లీటరుకు రూ. 50 చొప్పున లాభం పొందొచ్చు. ఈ లెక్కన ఉదాహరణకు మీరు మీరు రోజుకు 50 లీటర్ల నూనెను తయారు చేసిన సరాసరి రోజుకు రూ. 2500 చొప్పున లాభం పొందొచ్చు. ఈ లెక్కన నెలకు రూ. 60 వేలకి పైగా సంపాదన ఆర్జించవచ్చు. ఒకవేళ మరింత ఎక్కువ నూనెను ఉత్పత్తి చేయగలిగితే ఎక్కువ లాభం పొందొచ్చు. అంతేకాకుండా నూనె తీసిన తర్వాత లభించే పిప్పిని కూడా పశువులకు మేతగా ఉపయోగపడుతుంది. దీన్ని విక్రయించి కూడా లాభాలు పొందొచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..

# అందుకే ఆ టైటిల్ పెట్టాం.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' టైటిల్‌పై క్లారిటీ ఇచ్చిన నాగ్ అశ్విన్

సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ న్యూస్ పంచుకున్నాడు దర్శకుడు నాగ్ అశ్విన్. ఈ సినిమాకు 'కల్కి 2898 ఏడీ' అని పెట్టినప్పటినుంచి ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ టైటిల్ 'కల్కి 2898 ఏడీ' అని పెట్టడానికి గల కారణాన్ని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తవుతుంది. గతంతో మొదలై ఫ్యూచర్‌తో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమాలో మొత్తం 6000 ఏండ్ల మధ్య జరిగే కథను చూపించబోతున్నాం. దానికి తగ్గట్లు ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. అంటూ నాగ్ అశ్విన్ వెల్లడించాడు. ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. అత్యంత భారీ బడ్జెట్‌తో వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొణే, దిశా పటానీ, పశుపతి లాంటి సూపర్‌స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.





# ఆ క్షణాలు నా జీవితంలో అద్భుతాలు: శోభిత ధూళిపాళ

స్థాయిని బట్టి కోరికలు ఉంటాయి. కలిగిన వాళ్ల కోరికలు ఒకలా ఉంటే.. లేనివాళ్ల కోరికలు ఒకలా ఉంటాయి. కానీ నటి శోభిత ధూళిపాళ కోరిక మాత్రం చిత్రవిచిత్రమైనది. పెళ్లికాని ఆడపిల్లకు ఈ తరహా కోరిక ఉండటం నిజంగా ఆశ్చర్యమే. ఇటీవల ఓ విలేకరుల సమావేశంలో తన చిరకాల వాంఛ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది శోభిత. 'నా జీవితానికి ఓ లక్ష్యం అంటూ లేదు. అది ఎటు తీసుకెళ్తే అటు వెళ్లడమే నా పని. ఆ మాటకొస్తే ఎవరైనా చివరికి చేసేది అదే. లక్ష్యాలనేవి చెప్పుకోడానికే పనికొస్తాయి. నేను ఎప్పుడూ ప్రశాంతంగా ఉండటానికి కారణం కూడా అదే కావొచ్చు. నా వరకు నేను ఎక్కువగా కోరుకునేది మాతృత్వాన్ని. నేను అమ్మను ఎప్పుడవుతానో కానీ.. ఆ క్షణాలు నా జీవితంతో అద్భుతాలు.. అంతే. 'అమ్మ' అని పిలిపించుకోవడం ఎంత బావుంటుందో..' అంటూ అందరికీ షాక్ ఇచ్చేసింది శోభిత. ఏదేమైనా అమ్మ అనిపించుకోవాలని ఆరాటపడటం మాత్రం నిజంగా గొప్ప విషయమే.



# పవర్ తర్వాత లవర్ వస్తాడు.. జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న నాని


వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు నాని. ఆయన హీరోగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ లోపే మరో సినిమాకు పచ్చజెండా ఊపేశాడు నాని. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి కలిసి నిర్మించనున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకుడు. ప్రస్తుతం పవన్‌కల్యాణ్‌తో 'ఓజీ' చిత్రాన్ని సుజిత్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమా పూర్తిచేసి, నాని ప్రాజెక్ట్‌లో బిజీ కానున్నారు సుజిత్. ఈ సందర్భంగా 'ఇది సుజిత్ సినిమా.. పవర్ తర్వాత.. లవర్ వస్తాడు..' అంటూ తన ఎక్స్‌లో ట్వీట్ చేశాడు నాని. ఒక క్రూరుడు అహింసామార్గాన్ని ఆశ్రయిస్తే తదనంతరం అతని జీవితంలో ఎదురైన పరిణామాల నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.



# ధనుష్‌కు జోడీగా అపర్ణ బాలమురళి..

## సూర్య హీరోయిన్‌కు బంపర్ ఆఫర్!

కోలీవుడ్ నటుడు ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం రాయన్. ధనుష్ కెరీర్‌లో 50వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు నటనతో పాటు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంనుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. మాంసం అమ్మేవాడి పాత్రలో ధనుష్ ఊరమాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో నటించే కథనాయికను పరిచయం చేసింది చిత్రయూనిట్. మూవీలో ధనుష్‌కు జోడీగా ఆకాశం నీ హద్దురా ఫేమ్ అపర్ణ బాలమురళినటిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా రాయన్ నుంచి అపర్ణ బాలమురళి ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఏ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో 2024లోనే విడుదల కానుంది. ఇక ఈ చిత్రంలో సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.







# 'రోటి కపడా రోమాన్స్' నుంచి స్పెషల్ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్

టాలీవుడ్ యువ నటులు హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్ నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. ఈ సినిమాకు విక్రమ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ పెయిన్ ఆఫ్ 'రోటి కపడా రొమాన్స్' పేరిట ఫిబ్రవరి 27న స్పెషల్ వీడియో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, వంటి యూత్ ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన లక్కీ మీడియా సంస్థ అధినేత బెక్కెం వేణుగోపాల్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. సృజన్ కుమార్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038